క్రీస్తునందున్న ఈ నూతన జీవితమును అంతమువరకు జీవించెదముగాక. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు (గలతీ 3:27), ప్రభువు అతనిని తన సంఘములో చేర్చును (అపొ. కా. 2:47). ఆయన బండ మీద నిర్మించిన సరియైన సంఘమది (మత్తయి 16:18). అది ఒక డినామినేషన్ కాదు. ప్రభువే శిరస్సైయున్న సంఘములో యుంటూ (కొలస్స 1:18), మరణ పర్యంతము నమ్మకముగా యుండుము (ప్రక. 2 : 10). ఆయన నిత్యజీవకిరీటాన్ని నీకు బహూకరించును. నీవట్లు చేయగలవా? ఇది చాల అత్యవసరము. ఇప్పుడే నీవట్లు చేయగలవా? ఇదిగో, ఈరోజే రక్షణదినము (2 కొరింథీ 6:2).

---

## క్రీస్తు సంఘమును గూర్చి ఈ దిగువ సంగతులను ఆలోచించుము

—తామస్ క్లెమన్స్

"మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను, మెప్పయినను ఉండిన యెడల ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటిమీద ధ్యానముంచుకొనుడి" (ఫిలిప్పీ 4:8).

1. క్రీస్తు సంఘము క్రీస్తు శరీరమై యున్నది: "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22, 23).

2. క్రీస్తు సంఘము క్రీస్తుచే స్థాపించబడెను: "మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక

ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను" (మత్తయి 16:18).

3. క్రీస్తు సంఘమును క్రీస్తు తన స్వరక్తమిచ్చికొనెను : "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపో.కా. 20:28).

4. క్రీస్తు సంఘము దేవునిచే ఏర్పాటు చేయబడెను : "అంత్య దినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వతశిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము, యెరూషలేమునుండి యెహోవా వాక్కు బయలు వెళ్ళును" (యెషయా 2:2, 3).

5. క్రీస్తుసంఘమునకు క్రీస్తు ఒక్కడే శిరస్సయియున్నాడు : "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియై యుండి మృతులలో నుండి ఆది సంభూతుడాయెను" (కొలస్స 1:18).

6. దేవుడు ఆజ్ఞాపించిన రీతిగా క్రీస్తు సంఘము ఆరాధించును : "ఒకని నొకడు కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుడి" (ఎఫెసీ 5:19).

**A)** ప్రార్థన : "వీరు అపొస్తలుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుట యందును ఎడ తెగక యుండిరి" (అపో.కా. 2:42).

**B)** కలసి ఆదివారమున రొట్టె విరుచుట : "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్ళనైయుండి,

వారితో ప్రసంగించుచు అర్ధరాత్రివరకు విస్తరించి మాటలాడుచుండెను" (అపొ. కా. 20:7).

C) కానుకలిచ్చుట: "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లినకొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:2).

D) బోధించుట: "వారు విశ్వసించనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువారు లేకుండ వారెట్లు విందురు?" (రోమా 10:14).

E) చదువుట: "నేను వచ్చువరకు చదువుట యందును, హెచ్చరించుట యందును, బోధించుట యందును జాగ్రత్తగా యుండుము" (1 తిమోతి 4:13).

7. క్రీస్తు సంఘమందు ప్రవేశించు విధాన మేదనగా:

క్రీస్తునందును ఆయన సువార్త యందును విశ్వాసముంచవలెను: "కాగా మీ పాపములోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" యేసు చెప్పెను (యోహాను 8 : 24).

నీ గత పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను: "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరు ఆలాగే నశింతురు" (లూకా 13:5).

నీ విశ్వాసము దేవుని యెదుటను, మానవుల యెదుటను ఒప్పుకొనవలెను: "ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" (రోమా 10:10).

నీ పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి ఆయన శరీరమగు

సంఘములోనికి బాప్తిస్మము పొందుము. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:27).

8. క్రీస్తు సంఘము ఘనతకు గవినియై యున్నది : "ఇది దేవుని మందిరమేగాని వేరొకటికాదు; పరలోకపుగవిని యిదే" (ఆది 28:17). "క్రీస్తు సంఘము లన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16).

మిత్రుడా, నీవు ఇంతవరకు ఈ వ్యాసమును చదివినందుకు మేము సంతోషించుచున్నాము. ఈ సంగతులను గూర్చి నీవు నిష్కపటము గను ప్రార్థన పూర్వకముగను ఆలోచించెదవని మా విశ్వాసము. మరీ ముఖ్యముగా నీవు ఆలసించక క్రీస్తు సువార్తకు లోబడుదువనియే మా నిరీక్షణ.

ఈ వ్యాసములో లేఖనములనుండి చూపించబడిన ఋజువులను బట్టి క్రీస్తు సంఘము తన నామములోను, పాలన పద్ధతిలోను, ఆరాధన లోను, బోధలోను బైబిలు ననుసరించుచున్నదని గ్రహించుకొనగలవు. బైబిలులో కనిపించని ఒక మత సంబంధమైన గుంపులో నీవు చేరవలసి నదని మేము ప్రజలను కోరుటలేదు. మానవులందరు క్రీస్తునే వెంబ డించి క్రొత్త నిబంధన సంఘస్థులు కావలెనని మాత్రమే మా ఆశయై యున్నది.

ఈ సంగతులను నీవు తీవ్రముగ ఆలోచించ మనవి!

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.